Andhra Jyothy Dt 24/07/16.

# ప్రపంచీకరణ మానవాళికి కొత్త సవాళ్లు విసురుతోంది : మెట్రో ఎండీ



సదస్సులో మాట్లాడుతున్న మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

బంజారాహిల్స్ : ప్రపంచీకరణ మానవాళికి కొత్త సవాళ్లు విసురుతోందని వీటిని అధిగమించేందుకు కొత్త పరిశోధనలు జరగాలని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. వ్యక్తిగత మౌలిక భద్రత అనే అంశంపై నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (ఎన్ఐఎస్ఏ) ఆధ్వర్యంలో శనివారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలంలో భద్రత ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఓ వైపు ఉగ్రవాదుల సవాళ్లను ఎదుర్కొంటూ మరో వైపు భద్రతతో కూడిన అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లడం కత్తిమీద సాములా మారిందన్నారు. వీటిని అధిగమించాలంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ఒకటే మార్గమన్నారు.

ఈ కార్యక్రమంలో మేజర్ జనరల్ బగ్గా, ఎన్ఐఎస్ఏ డీజీ తేజ్ దీప్‌కౌర్ మీనన్, డీజీపీలు కమల్ కుమార్, రామవతార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.